720) దేసాళం/శహన

ప॥ అక్కటా రావణు బ్రహ్మ హత్య నీకు నేడది। పుక్కిట పురాణ లింగ పూజ నీకు నేడది॥

**********************************************************************************************************



**********************************************************************************************************

చ॥ గురు హత్య బ్రహ్మ హత్యను గూడి ద్రోణాచార్యు వంక। హరి నీ కృప నర్జునుకవి లేవాయ।
యెరవుగా గల్లలాడి యేచిన ధర్మ రాజునకు। పరగ నీ యనుమతి బాపము లేదాయను॥

చ॥ అదివో రుద్రుని బ్రహ్మ హత్య బాయ గాసి ఇచ్చి। పొదలిన నీవతని బూజింతువా।
అదన పార్వతీదేవి కాతండే నీ మంత్రమిచ్చె। వదరు మాటల మాయా వచనాలేమిటికి॥

చ॥ తగిలిన నీ నామమే తారక బ్రహ్మమై। జగము వారి పాపాలు సన్తతమూ బాప గాను।
మిగుల శ్రీవేంకటేశ నేడ మీకు పాతకాలు। నగుబాటు లింతే కాక నానా దేశముల॥